క్లుప్తంగా

మంచినీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో అమృత్ 2.0పథకంలో భాగంగా రూ.12కోట్లతో నిర్మించనున్న మంచినీటి ట్యాంకు పనులకు ఎమ్మెల్యే మందుల సామేల్ శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కమిషనర్ సి.శ్రీకాంత్, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, డీఈ మనోహర, ఏఈ సురేష్, పాఠశాల హెచ్‌ఎం తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్, నాయకులు పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన భూ చట్టంపై కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రవీణ్

రాజాపేట : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నూతన భూ చట్టంపై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ కలెక్టర్ హనుమంతు జండగేకు వినతిపత్రం అందజేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న పలు భూ సమస్యలకు నూతన చట్టంలో పరిష్కారం లభించేలా చూడాలని కోరారు.

నిందితులను శిక్షించాలి



వెల్లంకి ఉన్నత పాఠశాలలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

రామన్నపేట : కోల్‌కతాలో పీజీ డాక్టర్‌పై అత్యాచారానికి పాల్పడి, హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నకిరేకంటి గణేష్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వెల్లంకి ఉన్నత పాఠశాలలో బాధితురాలి ఆత్మకు శాంతి కలుగాలని కోరుతూ విద్యార్థులు మౌనం పాటించారు. కార్యక్రమంలో పోచబోయిన మల్లేశం, కుర్మ మహేందర్, కాకి శ్రీకాంత్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామి బోనాలు



చౌటుప్పల్‌రూరల్ : పెద్దకొండూర్‌లో బోనాలతో వస్తున్న మహిళలు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని వంగపల్లి గ్రామంలో శ్రీకంఠమహేశ్వరస్వామికి గ్రామ గౌడసంఘం ఆధ్వర్యంలో శనివారం బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్‌గౌడ్, మాజీ సర్పంచ్ కానుగు కవిత, గౌడసంఘం అధ్యక్షుడు భిక్షం గౌడ్, కానుగు దశరథ, బొట్టు రాజుగౌడ్, అశోక్ గౌడ్, భాస్కర్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

పిలాయిపల్లిలో ..

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి కాటమయ్య పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో వచ్చి స్వామివారికి సమర్పించారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బందారపు సుమలత లక్ష్మణ్‌గౌడ్, రంగ జ్యోతివిశ్వనాథంగౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు కొంతం ఈశ్వరయ్య, ఉపాధ్యక్షుడు సతీష్, కార్యదర్శి బండిగారి మహేశ్, సభ్యులు మధుసూదన్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని పెద్దకొండూరు గ్రామంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి బోనాల మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాయితి రమేష్‌గౌడ్, ముస్తాద్‌దారి ముప్పిడి సత్తయ్య, కాసుల శ్రీకాంత్, భిక్షపతి, దిండు నరసింహ, ముప్పిడి నరసింహ పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : నల్లగొండ పట్టణంలో సోమవారం నిర్వహించనున్న ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గిరిజన సంఘాల నాయకులు రాజేష్‌నాయక్, ధరావత్ రాజునాయక్ కోరారు. శనివారం భువనగిరిలో నిర్వహించిన సంఘం ముఖ్యనాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో బానోత్ రాములునాయక్, మూడావత్ రాజేందర్‌నాయక్, భాస్కర్‌నాయక్, రమేష్‌నాయక్, శ్రీనునాయక్, మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

అసంపూర్తి రోడ్డుతో అవస్థలు

- కంకరపరిచి వదిలేసిన కాంట్రాక్టర్
- ప్రమాదాల బారినపడుతున్న వాహనదారులు
- పది నెలల క్రితం పనులు ప్రారంభించి వదిలేసిన వైనం
- పట్టించుకోని ఆర్‌అండ్‌బీ అధికారులు



కంకర పరిచి అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు



రోడ్డుపై లేస్తున్న దుమ్ము

ఆత్మకూరు(ఎం) : అసంపూర్తి రోడ్డు పనులతో ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు మాత్రం ముందుకుసాగని పరిస్థితి నెలకొంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమో.. అధికారుల అలసత్వమే కాని నిలిచిన పనులతో ప్రజలు ఇబ్బందులు పడాల్సివస్తుంది. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే భువనగిరి – మోత్కూరు రోడ్డులో గల ఆత్మకూరు(ఎం) మండలంలోని తుక్కాపురం స్టేజీ నుంచి కప్రాయపల్లి వరకు ఆరు కిలోమీటర్లు ఉంటుంది. ఈ రోడ్డు గుంతలమయంగా మారడంతో వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అప్పటి ప్రభుత్వం రూ.2.30కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో తుక్కాపురం స్టేజీ నుంచి కప్రాయపల్లి వరకు బీటీరోడ్డు నిర్మాణానికి టెండర్లు పిలిచి పది నెలల క్రితం పనులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్ తుక్కాపురం స్టేజీ నుంచి సుమారు అర కిలోమీటరు వరకు ప్రస్తుతం ఉన్న బీటీరోడ్డుకు ఇరువైపులా కొంచెం బీటీని, మట్టిని తొలగించి కంకర పరిచారు. పనులు ప్రారంభించి పదినెలలు కావస్తున్నా ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అనే చందగా మారింది రోడ్డు పరిస్థితి. ఈ రోడ్డు పనులు ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే కాంట్రాక్టర్ పనులు చేపట్టకుండా మధ్యలోనే వదిలేశాడు. పనులు నిలిచిపోవడానికి కారణం కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పాటు అధికారుల పర్యవేక్షణ లేకపోవడమని సమాచారం. సదరు కాంట్రాక్టర్ రోడ్డుపై కొద్ది దూరం వరకు కంకర పరిచి వదిలేయడంతో రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అంతే కాకుండా భారీ వాహనాలు దుమ్ము రేపుకుంటూ వెళ్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుంది. ఇప్పటి వరకు రోడ్డు పనులను ఆర్ అండ్‌బీ అధికారులు పర్యవేక్షించిన దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పై చర్య తీసుకుని రోడ్డు పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదాల బారిన పడుతున్నాం



పోసానికుంట నుంచి వ్యవసాయ బావి వద్దకు రోజు వెళ్తుంటాం. ఈ రోడ్డులో కంకర పోసి వదిలిలేశారు. ఎదురుగా వాహనాలు వచ్చే సమయంలో పక్కకు తప్పుకునే ప్రయత్నంలో అదుపు తప్పి పడిపోతున్నాం. ఇటీవల పడిపోవడంతో నాకు తీవ్రంగా గాయాలయ్యాయి. చికిత్స ఖర్చు సుమారు రూ.5వేల వరకు వచ్చింది.

– సూడి చినవెంకట్‌రెడ్డి, పోసానికుంట

ఆటో నడపాలంటే ఇబ్బందిగా ఉంది



ఈ రోడ్డులో నేను ఆటోతో ఎక్కువగా ఆత్మకూరు(ఎం), మోత్కూరు మండలాలకు వెళ్తుంటాను. మోత్కూరు పరిధిలో రాజన్నగూడెం వద్ద, ఆత్మకూరు(ఎం) పరిధిలో తుక్కాపురం వద్ద రోడ్లు అధ్వానంగా ఉంది. కంకర పరిచి వదిలేయడంతో ఆటో మరమ్మతులకు గురవుతుంది. కంకర పరిచి బీటీ వేయకుండా కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే వదిలేయడంతో ఈ రోడ్డు ఆటో నడపాలంటే ఇబ్బంది అవుతుంది.

– తాల్లపెల్లి శివయ్య, ఆటోడ్రైవర్

జాగృతి కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులతో అధ్యాపకులు

భువనగిరి : పట్టణంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణంలో శనివారం ఘనంగా 2021–2024బ్యాచ్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంజీ యూనివర్సిటీ మాజీ వైస్‌చాన్స్‌లర్ సీహెచ్ గోపాల్‌రెడ్డి, టీకేఆర్ కళాశాల డైరెక్టర్ జె.వరప్రసాద్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొట్టమొదటి సారిగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణరెడ్డి మాట్లాడారు. కళాశాలలో ఎంతో మంది విద్యార్థులు యూనివర్సిటీలో ప్రవేశపెడుతున్న కొత్తకొత్త కోర్సులను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉండటం గర్వకారణమన్నారు. అనంతరం విద్యార్థులకు మెడల్‌తో పాటు పాస్ సర్టిఫికెట్లు అందజేశారు. అంతకు ముందు విద్యార్థులు నిర్వహించిన స్వాగతం నృత్యం అకట్టుకుంది. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మల్లేశం, వైస్ ప్రిన్సిపల్ ఏ.మణిపాల్‌రెడ్డి, అకాడమీ కోఆర్డినేటర్ సీహెచ్ నవీన్, అధ్యాపకులు శ్రీధర్, బాలేశ్వర్, ఎల్మారెడ్డి, బసవరాజు, సుధా, కిషోరి, వెంకటరమణ, వేణురెడ్డి, శ్రీనివాస్, ఉపేందర్‌రెడ్డి, వెంకటేశం, శైలేష్, శ్రావణి, సోని, జ్యోతి, బాలరాజు, నవీన్, అన్వర్ పాష, శంకర్, నవత, శివ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు



సభ్యత్వం అందజేస్తున్న నాయకులు

గుండాల : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారం వెంకటయ్య మాట్లాడారు. సంఘం కృషితోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యుత్, పారిశుద్ధ్యం కొరకు నిధులు కేటాయించిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను ప్రకటించి కనీసంగా 40శాతం తగ్గకుండా పీఆర్‌సీని ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు జంపాల రాజు, గొడుగు బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు పురుగుల రాములు, జిల్లా కార్యదర్శులు గవ్వల అమరేందర్, కూరెళ్ల ఎల్లయ్య, మండల కార్యదర్శి కూరెళ్ల రవి, సభ్యులు మందుల కిష్టయ్య, శ్రీను, మల్లేష్, నరేష్, నిజామ్, రాఘవేందర్, సీఆర్‌పీ లింగయ్య తదితరులున్నారు.

ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



ఆలేరురూరల్ : లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమ పథకాలను అందిస్తుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 27మంది లబ్ధిదారులకు మంజూరైన షాదీముబారక్, 96మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎ ఎజాజ్, కొంద్రాజ వెంకటేశ్వర్లు, అశోక్, నీలం పద్మ, వెంకటస్వామి, సీహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, బుగ్గ నవీన్, తుంగ కుమార్, ఎగ్గిడి శ్రీశైలం, శ్రీకాంత్, శమంతరెడ్డి, కూళ్ల నర్సింహులు, వట్టిపల్లి రాజు, అనీల్, యాదగిరి, ఉప్పలయ్య, ఉట్కూరి సురేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

రాజాపేట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి సన్నిధిలో భక్తులకు రూ.5లకు భోజనం ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భజరంగ్ దళ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ కోకల సందీప్, జిల్లా కోకన్వీనర్ మార్క శ్రవణ్‌కుమార్, నాయకులు శివకృష్ణ, సట్టు నాని, నల్ల గణేష్, వీహెచ్‌పీ నాయకులు పవన్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసిన నాయకులు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న రైతులు, నాయకులు

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని నేలపట్ల, కుంట్లగూడెం గ్రామాల రైతులు, వివిధ పార్టీల నాయకులు శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారు గ్రామాల మధ్య లింకు రోడ్లను బీటీరోడ్లుగా మార్చాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నేలపట్ల–నక్కలగూడెం రోడ్డు మరమ్మతులకు చెట్లతొలగింపు కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి రూ.3లక్షలు మంజూరు చేశారు. మట్టి రోడ్డుగా ఉన్న 2.5కిమీల రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మాణం చేయడానికి రూ.2.25కోట్ల నిధులతో పనులను ప్రారంభిస్తానని చెప్పారు. రైతుల సౌకర్యార్థం తాత్కాలికంగా రూ.75లక్షలతో మట్టి రోడ్డు నిర్మాణం చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కలిసిన వారిలో మాజీ సర్పంచ్ గుండు మల్లయ్య, చౌట వేణు, మాజీ ఎంపీటీసీ బత్తుల శంకర్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ వెల్ల రాజశేఖర్‌రెడ్డి, నాయకులు రఘునాథరావు, కోడెం రాములు, నగేష్, కృష్ణ, దామోదర్‌రెడ్డి, లింగస్వామి, లింగారెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి వినతి

చౌటుప్పల్ : పట్టణంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రహరీ పక్కన ఉన్న రోడ్డును వెడల్పు చేయాలని ఆ కాలనీవాసులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

భువనగిరి : విద్యార్థులు సరైన ఆలోచనలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మణ్, ఎస్పీ మధుకర్ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీవైష్ణవి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్, మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృక్షాలకు రక్షాబంధన్

ఆలేరురూరల్ : పట్టణంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో బాటనీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో శనివారం వృక్షాలకు రాఖీలు కట్టి రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రాజారాం నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్‌సీ సౌజన్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మల్లేశం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇద్దరు చైన్‌స్నాచర్ల అరెస్టు

భువనగిరి క్రైం : ఇద్దరు చైన్‌స్నాచర్లను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు పట్టణ పట్టణ సీఐ సురేష్‌కుమార్ శనివారం తెలిపారు. వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన పేష్కారి శ్రీకాంత్, నాగర్‌కర్నూల్ జిల్లా, యాగంపల్లితండాకు చెందిన రత్నావత్ మోహన్‌నాయక్ అలియాస్ కిషోర్‌లు హైదరాబాద్ నుంచి నంబర్ ప్లేట్ లేని పల్సర్‌బైక్‌పై భువనగిరి వస్తున్నారు. ఈ క్రమంలో పట్టణ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా వారిని చూసి తప్పించుకునే ప్రయత్నం చేయడంతో వెంబడించి పట్టుకుని విచారించగా చైన్‌స్నాచింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలిపారు. దీంతో వారి నుంచి ఒక బంగారు గొలుసు, ఒక పల్సర్‌బైక్, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కోర్టుకు రిమాండ్ చేసినట్లు పట్టణ సీఐ సురేష్‌కుమార్ తెలిపారు.

చెక్కు అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దోతిగూడెం గ్రామానికి చెందిన బడె అనురాధకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును శనివారం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్ బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్ర లక్ష్మణ్, దామోదర్‌రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, బూత్ అధ్యక్షుడు శ్రీనాథ్, నాయకులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని సర్నేనిగూడెం గ్రామానికి చెందిన నీల నర్సింహ, కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోయపల్లి మల్లయ్య ఇటీవల తాటిచెట్టు పైనుంచి పడి మృతి చెందారు. దీంతో వారి కుటుంబాలకు గీత కార్పొరేషన్ ద్వారా మంజూరైన చెరో రూ.25వేల చెక్కులను జిల్లా అధికారి యాదయ్య శనివారం అందజేశారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాగీరు కిష్టయ్య, మండల కార్యదర్శి పులి భిక్షం, బాలగోని నర్సింహ, మీనయ్య పాల్గొన్నారు.

బీటీరోడ్డు నిర్మించే వరకు పోరాడుతాం

రామన్నపేట : మండలంలోని మునిపంపుల–లక్ష్మాపురం గ్రామాల మధ్య బీటీరోడ్డు నిర్మించే వరకు సీపీఎం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తుందని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. బీటీరోడ్డు నిర్మించాలని మునిపంపుల పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు శనివారం రెండోరోజు కొనసాగాయి.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

రామన్నపేట : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని రిటైర్డ్ హెచ్‌ఎంలు గొల్లపల్లి నర్సింహ, తవుటం భిక్షపతి అన్నారు. శనివారం మండలంలోని ఇంద్రపాలనగరం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నిర్మల, సరిత, రిటైర్డ్ పోలీస్ అధికారి సీహెచ్ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత తెలంగాణకు కృషిచేయాలి

మోత్కూరు : డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని మండల ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. విపంచి ఫౌండేషన్, అనంతుడు ఫౌండేషన్ సంయుక్తంగా రూపొందించిన డ్రగ్స్ రహిత తెలంగాణ పోస్టర్లను శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, అనంతుడు ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఏఎస్ఐ జె.శ్రీనివాస్, కోఆర్డినేటర్ గోపికృష్ణ, ఫౌండేషన్ సభ్యులు దబ్బెటి సోంబాబు, గణేష్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



యాదగిరిగుట్ట : సీఐకి ఫిర్యాదు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భువనగిరి క్రైం : సీఐకి ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట : పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఏప్రిల్ 21న భువనగిరిలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామిపై ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి.. మాట తప్పారని, దీంతో శ్రీస్వామి వారి భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మేడబోయిన కాటంరాజు, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, పట్టణ నాయకులు మాటూరి బాలయ్య, ఆరె శ్రీధర్‌గౌడ్, బండి వాసు, వీరేశం, క్రాంతికుమార్ తదితరులున్నారు.

భువనగిరి క్రైం : కాంగ్రెస్ పార్టీ ఎన్నిక సమయంలో రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి అమలు చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేశారని బీఆర్‌ఎస్ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయనపై సీఐ సురేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ ఖాజా అజీముద్దిన్, నాయకులు ఇట్టబోయిన గోపాల్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేడు సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని బీఆర్‌ఎస్ నాయకులు శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, కుండె సంపత్, జల్లి నర్సింహులు, వెంకటేష్ పాల్గొన్నారు.

మోటకొండూర్ : హిందువుల మనోభావాలను దెబ్బతీశారని సీఎం రేవంత్‌రెడ్డిపై శనివారం బీఆర్‌ఎస్ మండల నాయకులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య, ఎగ్గిడి కృష్ణ, పన్నాల అంజిరెడ్డి, ఎండీ బురాన్, నర్సింగ్‌యాదవ్, శ్రీనివాస్, ప్రశాంత్, మధు, నరేష్ ఉన్నారు.

బొమ్మలరామారం : రైతులందరికీ రుణమాఫీ చేస్తానని ఇచ్చిన మాటను తప్పిన రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శనివారం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ కుషంగల సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు పోలగౌని వెంకటేష్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ జూపల్లి భరత్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



భూదాన్‌పోచంపల్లి : పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తంగళ్లపల్లి రవికుమార్, కూర వెంకటేష్, మజహార్, బిసుకుంట్ల సత్యనారాయణ, అవైస్‌చిస్తీ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే

భువనగిరి టౌన్ : పట్టణంలోని అంజనాద్రినగర్‌లోని శ్రీఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో శనివారం 27అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అదే విధంగా భువనగిరిలో శ్రీవీరాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో 12అడుగుల శ్రీభక్తాంజనేయ స్వామి ఏకశిలా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాయ దశరథ, జనగాం కవితనర్సింహాచారి, పొత్నక్ ప్రమోద్‌కుమార్, ఈరపాక నర్సింహ, బానోత్ వెంకట్‌నాయక్, మన్నే యాదగిరి, అంజిరెడ్డి, గౌరీశంకర్, చందా మహేందర్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామంలో ఈనెల 30నుంచి సెప్టెంబర్ 1వరకు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించునున్న తెలంగాణ 10వ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ 2024–25 పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నివాసంలో ఆవిష్కరించారు. అలాగే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో కలిసి ఆహ్వానపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో క్రీడాకారుడు చైతన్య, వెంకటరమణ, మల్లేశ్‌యాదవ్, స్పాన్సర్ అంజయ్య, దయాకర్, నర్సింహ పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం చోరీ

భువనగిరి క్రైం: పట్టణంలోని సంతోష్‌నగర్‌లో నివాసముంటున్న తాడూరి శ్రీకాంత్‌కు చెందిన మోటర్ సైకిల్‌ను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. రాత్రి ఇంటి ముందు పార్కింగ్ చేసిన మోటారు సైకిల్ శనివారం ఉదయం చూసేసరికి కనిపించకపోవడంతో బాధితుడు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

భువనగిరి క్రైం : తాను చేస్తున్న ఉద్యోగం పర్మినెంట్ కాకపోవడంతో మనస్థాపానికి గురై ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన శనివారం పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న సదానందం తాను చేస్తున్న ఉద్యోగం పర్మినెంట్ కావడంలేదనే మనోవేదనతో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు.

నగదు అపహరణ

భువనగిరి క్రైం: ఓ మహిళా ప్రయాణికురాలి బ్యాగు నుంచి రూ.30వేల నగదును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఈ ఘటన భువనగిరి బస్టాండ్‌లో శనివారం జరిగింది. కరీంనగర్ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన వంగ వసంత శనివారం భువనగిరి నుంచి జనగామకు ఆర్టీసీ బస్సులో వెళ్తుండగా ఆమె బ్యాగులోని రూ.30వేల నగదును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఈ మేరకు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపారు.

నిబంధనల ప్రకారమే విధుల నిర్వహణ

అడ్డగూడూరు : ప్రభుత్వ నిబంధనల ప్రకారమే తాను విధులు నిర్వర్తిస్తున్నానని మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం పీహెచ్‌సీలో తాను విధులు నిర్వర్తించానని, ఓపీలో 80మందికిపైగా వైద్యపరీక్షలు చేసినట్లు వెల్లడించారు. ఇటీవల కలెక్టర్ హనుమంతు కే.జెండగే మండల పీహెచ్‌సీ విజిట్ చేసినప్పుడు తన పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. క్రమం తప్పకుండా విధులకు హాజరవుతున్న తనను ఇటీవల భువనగిరిలో జరిగిన వైద్యాధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ అభినందించారని గుర్తుచేశారు.

పాఠశాలల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ పాఠశాలలో ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు



వలిగొండలో చైతన్య పాఠశాలలో..



బొమ్మలరామారం : సాయిధామంలో..



చౌటుప్పల్‌లోని చందన స్కూల్‌లో..



రామన్నపేట : పల్లివాడ పాఠశాలలో..



మోత్కూరు : వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు